

ఖమ్మం జడ్పీ పాలకవర్గానికి

65 వసంతాలు


- 11 సార్లు ఎన్నికలు
- 12 మంది జడ్పీ అధ్యక్షులు
- 60 ఏళ్ల తర్వాత జడ్పీ విభజన
- విభజన తర్వాత రెండో దఫా ఎన్నిక

5





ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
మంగళవారం 7 అక్టోబరు 2025
3





పుట్టకోటకు చెందిన చిలకా వెంకటేశ్వర్లు.. తన ముత్తాతలు, తాతలు, తండ్రి ఇలా ఆ గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న సమయంలో వారు నివాసం ఉంటున్న ఇంటికి ఇంటి నెంబర్ 17-1-23బై 11తో పన్నులు చెల్లించారు. తర్వాత పుట్టకోట ఖమ్మం నగరంలోని 15వ డివిజన్‌లో విలీనమైంది. కాని ఆ ఇంటి వివారాలు మాత్రం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. కేఎంసీ, రెవెన్యూ అధికారులు ఇంటి నెంబర్ కేటాయించడం లేదు. దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆటు రఘునాథపాలెం ఎంపీడీవో కార్యాలయానికి.. ఇటు ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయానికి తిరుగుతూనే ఉన్నారు. ఇలా తరతరాలుగా ఉంటున్న వారి ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయింపు జరగటం లేదు. కార్పొరేటర్లు ఇదే విషయంపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.



కార్పొరేషన్‌లో ఇంటి నెంబర్‌కు నోచుకోని పుట్టకోటలోని ఓ నివాసం

విలీన కష్టాలు.. వీడవంతే!

- పదేళ్లుగా పరిష్కారం కాని రెవెన్యూ సమస్యలు
- ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు ఇలా అన్నీ ఇబ్బందులే
- రెవెన్యూ మేళాలు పెట్టినా ఫలితం శూన్యం
- కార్పొరేటర్లు చెప్పినా పట్టించుకోని అధికారులు

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల నుంచి ఖమ్మం నగరపాలక సంస్థలో విలీనమైతే ఎంతో అభివృద్ధి జరుగుతుందని అంతా భావించారు. కానీ అదంతా కలగానే మిగిలింది. పదేళ్లయినా సమస్యలకు మాత్రం పరిష్కారం దొరకడం లేదు. ముందస్తు అభివృద్ధి ప్రణాళికల కారణంగా ఖమ్మం నగరంలో విలీన గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పలేదు. నగరం పరిధిలో ఉన్నందుకు సంతోషించాలో.. కనీసం ఇంటి నెంబర్, విద్యుత్ మీటర్ కూడా రానందుకు బాధపడాలో తెలియని దీన స్థితిలో విలీన డివిజన్ల ప్రజలున్నారు. ముఖ్యంగా దాన్వాయిగూడెం, ధంసలాపురం, మల్లేమడుగు, అల్లిపురం, పుట్టకొట, వైఎస్ఆర్ నగర్, గోపాలపురం, బాలపేట, బల్లేపల్లి, పాండురంగాపురం, కైకొండాయగూడెం విలీన ప్రాంతాల ప్రజలు ఒకటి రెండేళ్లు కాదు ఏకంగా పదేళ్లు పూర్తి జరిగినా రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో వారు తీవ్ర ఆవేదనతో ఉన్నారు.

పరిష్కారం చూపని రెవెన్యూ మేళాలు

విలీన ప్రాంతాల్లోని పలు సమస్యలతో పాటు రెవెన్యూ సమస్యల గురించి కార్పొరేటర్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత మంత్రి తుమ్మల ఇచ్చిన ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలోని విలీన డివిజన్లలో డిసెంబరు నెలలో కేఎంసీ రెవెన్యూ విభాగం అధికారులు ప్రత్యేక రెవెన్యూ మేళాను ఏర్పాటు చేశారు. అల్లీపురం, వైఎస్ఆర్ నగర్‌లో ప్రత్యేక రెవెన్యూ మేళా చేపట్టారు. అంతేకాదు ఖమ్మం నగర పాలక సంస్థలో ప్రత్యేక రెవెన్యూ మేళాను నిర్వహించి వందల కొద్ది దరఖాస్తులు స్వీకరించారు. పురాతనకాలం నుంచి నివాసం ఉంటున్న ఇంటి పన్నుల పేర్లు నమోదు మార్పులు కావాలని, ఇంట్లో నివాసం ఉన్న వారికి పన్నులు నమోదు చేయాలని, కాగితాలు మీద రాసిన సాదాబైనామాలో వాటికి అధికారికంగా ఆమోదం తెలపాలని, పూర్వం రోజుల్లో ఉన్న పట్టాలను తిరిగి అధికారికంగా ఆమోదించాలని, ఇంటి స్థలాలు, నివాసాలు రిజిస్ట్రేషన్ల అనుమతివ్వాలని, కొత్తగా ఇంటి నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు, తాగునీటి కుళాయిలు ఇవ్వాలని విలీన డివిజన్ల ప్రజలు దరఖాస్తులు చేశారు. కానీ పది నెలలైనా రెవెన్యూ మేళా సమస్యలు పరిష్కారం కాలేదు. ప్రతీ సోమవారం ప్రజావాణికి ఇలాంటి సమస్యలే

(మిగతా 6వ పేజీలో)

ప్రజావాణి దరఖాస్తులకు

ప్రాధాన్యమివ్వండి

గ్రీవెన్స్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ అనుదీప్

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించి పరిష్కరించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కలెక్టర్ అనుదీప్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు జిల్లా అధికారుల వద్ద పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించి సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు డీఎం గంటా శ్రీలత, డీఎస్వో చందన్ కుమార్, సీపీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా...

- ఖమ్మం నగరం వినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద ప్రజలకు విద్యుత్, మంచినీటి వసతి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.
- మధిర మండలానికి చెందిన ఊటుకూరు రూతమ్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఎకరం భూమికి పట్టా పాస్ పుస్తకం జారీ చేసి రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది.
- వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం.రాధ తమకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని బేస్‌మెంట్ వరకు నిర్మించుకున్నామని, గ్రామంలో ఉన్న మిగతా లబ్ధిదారులకు డబ్బులు వచ్చాయని, 2 నెలలు గడిచినా తనకు బిల్లు రాలేదని, మొదటి బిల్లు ఇప్పించాలని కలెక్టర్‌ను వేడుకుంది.
- వేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి ఎన్టీఆర్ కాలువ మధ్యలో సంచార జాతులకు చెందిన వారు సొంత స్థలాల్లో డేరాలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి అవసరమైన డ్రెయినేజీ, విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు.
- సత్తుపల్లి మండలానికి చెందిన నాగమణి తనకు ఒంటరి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకుంది.

వ్యక్తి దారుణ హత్య?

- అతి కిరాతకంగా తల, మొండెం వేరు చేసిన వైనం!
- పోలీసుల అదుపులో నిందితుడు?
- కామేపల్లిలో సంచలనంగా మారిన ఘటన

4

నేడు శబరి స్మృతి యాత్ర

- భద్రాద్రి చేరుకున్న వివిధ ప్రాంతాల గిరిజనులు
- గిరి ప్రదక్షిణ, శోభాయాత్ర, స్వామివారి కల్యాణానికి ఏర్పాట్లు



గిరిజనులకు స్వాగతం పలుకుతున్న ఈవో

భద్రాచలం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం శబరి స్మృతి యాత్ర నిర్వహించనున్నారు. ప్రతీ ఏటా ఆశ్వయుజ పూర్ణిమ సందర్భంగా దేవస్థానం శబరి స్మృతి యాత్రను నిర్వహిస్తోంది. అదేతరహాలో మంగళవారం జరిగే స్మృతియాత్రను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే ఏజెన్సీలోని వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులను ప్రత్యేక బస్సుల ద్వారా భద్రాచలం తీసుకొచ్చారు. వీరికి తానీషా కల్యాణ మండపంలో ఉచిత వసతి సదుపాయం, అన్నప్రసాదం, అల్పాహారం, లడ్డూ ప్రసాదం తదితర సదుపాయాలు కల్పించారు. మంగళవారం జరిగే వేడుకలో తొలుత శబరి చిత్రపటంతో గిరి ప్రదక్షిణ నిర్వహించి పోకల దమ్మక్క విగ్రహానికి పూజలు నిర్వహించనున్నారు. ఇదే సమయంలో ప్రచార రథంతో స్వామివారి శోభాయాత్ర కూడా నిర్వహిస్తారు. గిరిజనులు తీసుకొచ్చిన ఫల పుష్పాలను అర్చనలు, కల్యాణ సమయంలో వినియోగించనున్నారు.

కలప తరలలేదు..

నకిలీ పర్మిట్లు ఇచ్చారు



- బీట్ ఆఫీసర్‌పై చర్యలకు ప్రతిపాదనలు పంపాం
- మూడు రాష్ట్రాల్లో సంద్ర కలప అక్రమ రవాణా
- ఖమ్మాన్ని నేషనల్ పర్మిట్‌కు వినియోగించిన వ్యాపారులు
- వివరాలు వెల్లడించిన డీఎఫ్వో సిద్ధార్థ విక్రమ్‌సింగ్

ఖమ్మం సంక్షేమ విభాగం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా నుంచి అక్రమంగా కలప నరకడం, తరలించడం జరగలేదని, కానీ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ అయ్యాయని అందుకే చింతకాని బీట్ ఆఫీసర్‌పై చర్యలకు ప్రతిపాదనలు చేశామని జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు. వారం రోజులుగా అటవీశాఖలో సంచలనంగా మారిన కలప అక్రమ రవాణా, నకిలీ అనుమతుల జారీ, ఇతర రాష్ట్రాల్లో కలప వాహనాలు పట్టుబడిన విషయాల గురించి ఆయన 'ఆంధ్రజ్యోతి'కి సోమవారం వివరించారు.

జరిగిందిదీ..

పాన్ మసాలా తయారీకి కావాల్సిన సంద్ర కలపను గతంలో కశ్మీర్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానాతో పాటు సమీప ప్రాంతాల నుంచి ఆయా కంపెనీలు రవాణా చేసేవారు. అయితే ఆయా ప్రాంతాల్లో దిగుమతి తక్కువగా ఉండటంతో పాటు రవాణాలో ఇబ్బందులు ఎదురవడంతో కొందరు అక్రమ కలప రవాణా వ్యాపారులు.. రాష్ట్రంలోని సంద్ర కర్రను రవాణా చేసేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలో వాల్టా చట్టంలో సంద్ర కర్రకు సెల్ఫ్ డిక్లరేషన్ వెసులుబాటు ఉండటంతో అక్రమ కలప వ్యాపారులు ఆయుధంగా మలుచుకున్నారు. ఈ క్రమంలో (మిగతా 4వ పేజీలో)

సుప్రీం సీజేపై

దాడి హేయం

- న్యాయమూర్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజగోపాల్

ఖమ్మం లీగల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై సోమవారం నాడు జరిగిన దాడి అత్యంత హేయమైందని, ఈ దాడి న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నామని న్యాయమూర్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇది రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య పునాదులకు మచ్చతెచ్చే సంఘటననని, సుప్రీం కోర్టు దేశ న్యాయవ్యవస్థకు, న్యాయం పట్ల ప్రజల విశ్వాసానికి ప్రతీకన్నారు. ఎంతో పవిత్ర స్థలంలో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకోవడం దురదష్టకరమన్నారు.

నేడు న్యాయవాదుల విధుల బహిష్కరణ

సుప్రీం సీజేపై దాడి చేయడాన్ని ఖండిస్తూ న్యాయవాదులు నేడు విధులు బహిష్కరించనున్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి గద్దల దిలీప్‌కుమార్, తెలుగుదేశం లీగల్ సెల్, కాంగ్రెస్ లీగల్ సెల్, బీఆర్ఎస్ లీగల్ సెల్, ఐలూ, ఐఎల్‌యూ, వివిధ న్యాయవాద సంఘాలు ఖండించాయి.


ఎన్నికల ఖర్చులను విధిగా అందజేయాలి

- ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి
- రాజకీయపార్టీల నేతలతో జడ్పీ సీఈవో సమీక్ష

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు విధిగా తమ ఖర్చులను ఎప్పటికప్పుడు అందించాలని జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా సూచించారు. జిల్లాలో జడ్పీ, పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని ఆమె కోరారు. సోమవారం ఆమె తన ఛాంబర్‌లో జిల్లాలోని అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యయ నియంత్రణ (ఎన్నికల వ్యయ పరిమితి), తుది ధరలు నిర్ణయించనున్నట్టు తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ కార్యక్రమం రోజు నుంచే ఖర్చులను లెక్కించనున్నట్టు తెలిపారు. అభ్యర్థి తప్పని సరిగా బ్యాంకు ఖాతా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రాజకీయపార్టీ నేతల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఆశాలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు



రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న సీఈవో దీక్షారైనా, డీపీవో ఆశాలత



భూమికి పచ్చాని రంగేసినట్టు..



వరి పంటకు ఆలవాలంగా విలసిల్లు తోంది నాగార్జున సాగర్ రెండో జోన్ ఆయకట్టు. వానాకాలం, యాసంగి రెండు కాలాల్లోనూ పచ్చని పంటలతో కళకళలా డుతూ ఉంటుంది. ఈ ఆయకట్టులోని వైరా రిజర్వాయర్ పరిధిలో వరి పైరు హొయలు చూడముచ్చటేస్తుంటాయి. ఇదిగో ఇలా.. 'భూమికి పచ్చాని రంగేసి నట్టు' వైరా సమీపంలో కనుచూపు మేర వరకు ఏపుగా పెరిగిన వరిపంటతో భూములు కనులవిందు చేస్తున్నాయి.

- వైరా, ఆంధ్రజ్యోతి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



క్షతగాత్రుడిని పోలీస్ వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లిన ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో ప్రవీణ్‌కుమార్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న సంఘటన కొత్తగూడెం వన్‌టౌ న్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమ వారం చోటు చేసుకుంది. శేషగిరి నగర్ బోడగుట్ట ప్రాంతానికి చెందిన ఖలీల్, బస్టాండ్ ప్రాంతానికి చెం దిన ఈశ్వర్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆర్టీసీ పెట్రోల్ బంక్ వద్ద ఎదురు ఎదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమా దంలో తీవ్ర గాయాలైన ఖలీల్‌ను అదే సమయంలో అటువైపు వెళ్తున్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.హెచ్.వో ప్రవీణ్‌కుమార్ తన వాహనంలో కొత్తగూడెం సర్వజన ఆసు పత్రికి తీసుకొని వెళ్లారు. అదేవిధంగా ఈ ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తి ఈశ్వర్‌ను కొత్తగూడెంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరి ఇరువురి ఆరోగ్య పరిస్థితి స్థిమితంగానే ఉన్నట్లు కుటుంబ సభ్యులకు వైద్యులు తెలియజేశారు.

బీజేపీ జిల్లా కార్యవర్గం నియామకం

ఖమ్మం బైపాస్‌రోడ్డు, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): బీజేపీ పార్టీ ను బలోపేతం చేసేందుకు జిల్లా నూతన కార్యవర్గాన్ని నియ మిస్తూ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సోమవారం రా త్రి ప్రకటన విడుదల చేశారు. వీరిలో 20మందికి జిల్లా కమిటీ లో ప్రాధాన్యత ఇస్తూ పేర్లను ప్రకటించారు. వీరిలో యువత కు ప్రాధాన్యం కల్పించారు. వీరిలో జిల్లా ఉపాధ్యక్షులుగా వీరవె ల్లి రాజేష్, సుదర్శన్ మిశ్రా, బానోత్ రవి రాథోడ్, నకిరికంటి వీ రభద్రం, బట్టు వీరంరాజు, బండారు నరేష్ నియమితులయ్యా రు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగ ట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రామవరావు, జిల్లా కార్యదర్శి లుగా పమ్మి అనిత, కుంచం క్రిష్ణారావు, తమ్మెర రజని రెడ్డి, రా మిశెట్టి నాగేశ్వరరావు, తోండెపు సైదేశ్వరరావు, పాల నాగ సు రేందర్ రెడ్డి, కోశాధికారిగా కోణతం లక్ష్మీనారాయణ, మిడియా కన్వీనర్‌గా నెల్లూరి బెనర్జీ, సోషల్ మిడియా కందుల శ్రీ కృష్ణ, ఐటీ ఇన్‌చార్జ్‌గా బోయినపల్లి సురేష్, కార్యాలయ కార్యదర్శిగా నక్కల రవి గౌడ్ లను నియమిస్తూ ప్రకటనలో అదేవిధంగా నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య?

- అతి కిరాతకంగా తల, మొండెం వేరు చేసిన వైనం
- గతనెల 22న కామేపల్లి పీఎస్‌లో అదృశ్యం కేసు నమోదు
- పోలీసుల అదుపులో నిందితుడు?
- అతడు చెప్పిన వివరాలతో విషయం వెలుగులోకి
- పోలీసుల నుంచి రాని స్పష్టత
- ఖమ్మం జిల్లాలో సంచలనంగా మారిన ఘటన

కామేపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఏం జరిగిందో మేమో తెలియదు కానీ ఓ వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్యచేసి.. అతడి తల, మొండెం, చేతులు, కాళ్లను వేరు చేసి వేర్వేరు ప్రాంతాల్లో పడేసిన సంఘటన ఖమ్మం జిల్లాలో సంచలనం రేపింది. అయితే ఈ ఘటనపై పోలీ సుల నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రాథమి కంగా తెలిసిన వివరాలివీ.. ఖమ్మం జిల్లా కామే పల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్టా వెంకటే శ్వర్లు(38) కొత్తగూడె నికి చెందిన ఓ మహి ళను వివాహం చేసుకు న్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో సూప ర్‌వైజర్‌గా పనిచేస్తు న్నా డు. ఈ క్రమంలో కెప్టెన్ బంజరలో ఓ శుభకార్యం ఉన్నందున గత నెల 13న ఒక్కడే గ్రామానికి వచ్చాడు. సెప్టెంబరు 14న ఆ కార్యక్రమంలో పాల్గొని 15న హైదరాబాద్ వెళుతున్నానని తన బావ అయిన కొండ యాదగిరి చెప్పి బయలుదేరాడు. ఆ తర్వాత మూడు రోజుల వరకు వెంకటేశ్వర్లు నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడం, అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన యాదగిరి సెప్టెంబరు 22న తన బావ మరిది కనిపించడం లేదంటూ కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు స్వీకరిం చిన కామేపల్లి పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు బ్యాంకు ఖాతా నుంచి డిజిటల్ లావాదేవీలు జరుగుతుండటాన్ని గమ నించారు. ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. వెంకటేశ్వర్లును తానే చంపానని, శరీరాన్ని ముక్కలు చేసి పలు ప్రాంతాల్లో వేసినట్టు అంగీకరించినట్టు తెలు స్తోంది. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం తొలుత ఖమ్మం నగరంలోని దానవాయిగూడెం పరిసరాల్లో పరిశీలించగా అక్కడ కాళ్లు, చేతులు లభ్యమైనట్టు సమాచారం. ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో తీవ్ర సంచల నంగా మారింది. అసలు ఆ శరీరభాగాలు వెంక టేశ్వర్లువేనా? నిందితుడు చెప్పాడన్నది నిజ మేనా? నిందితుడు, వెంకటేశ్వర్లు మధ్య ఏం జరిగింది? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నా యి. ఇక తొలుత సెల్‌ఫోన్ విషయమై ఇద్దరు హిజ్రాలు గొడవపడ్డారని, వారిలో ఓ హిజ్రాను చంపి ముక్కలు చేసి దానవాయిగూడెం మున్నే రు వద్ద పడేశారని ప్రచారం జరిగింది. ఈ ఘటన గురించి పోలీసులు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోతుండటంతో గందరగోళం నెలకొంది. ఈ విషయమై కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డిని సంప్రదించేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నిం చగా.. ఆయన అందుబాటులోకి రాలేదు.



హత్యకు గురైనట్టుగా భావిస్తున్న వెంకటేశ్వర్లు (ఫైల్)

రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు!

- మాయమాటలతో ఖాతాల్లోని సొమ్మును కాజేస్తున్న వైనం
- లబోదిబోమంటున్న బాధితులు
- పోలీస్‌స్టేషన్లో కేసులు.. కొలిక్కిరాని వైనం..
- నామమాత్రంగా అవగాహన కార్యక్రమాలు



జూలూరుపాడు, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): రాజుల సొమ్ము రాళ్ల పాలైనట్టుగా ప్రజల సొమ్ము సైబర్ మోసగాళ్ల పాలవుతోంది. పైసా పైసా కూడ బెట్టుకొని తమ ఖాతాల్లో దాచుకొన్న డబ్బును సైబర్ నేరగాళ్లు దోచేస్తుండడం తో ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డారు. లక్షలాది రూపాయాలను నేరగాళ్లు కాజేస్తున్న నేపథ్యంలో బాధితులు పోలీసులను ఆశ్రయిం చిన నేటికీ న్యాయం జరగకపోవడం శోచనీయ మని ప్రజలు అంటున్నారు. గత రెండుమూడు నెలలుగా జూలూరుపాడు మండలంలో సైబర్ నేరగాళ్ల బారిన పడిన వారి సంఖ్య పెరిగిపో యింది. గత 5 నెలల క్రితం జూలూరుపాడు గ్రామానికి చెందిన మల్కం మహేష్ ఖాతాలో ని రూ.70వేలను సైబర్ నేరగాళ్లు ఖాళీ చేశారు.

పెరిగిపోతున్న సైబర్ మోసాలు...

గత నెల రోజుల క్రితం జూలూరుపాడు గ్రామానికి చెందిన ఇద్దరి యువకుల ఫోన్ నెంబర్లను నేరగాళ్లు యాక్ చేయడం జరిగింది. దీన్ని గుర్తించిన సదరు యువకులు తమ ఖాతాల్లోని సొమ్మును వెంటనే డ్రా చేసుకు న్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టే బుల్‌గా పని చేస్తున్న ఒకరు కూడా ఈ సమ స్యను ఎదుర్కొన్నారు. అదే విధంగా 20 రోజుల కిందట వెంగన్నపాలేనికి చెందిన ఓ వ్యక్తి ఖా తాలోని రూ.60 వేలను కొట్టేశారు. సాయిరాం తండాకు చెందిన రైతు భూక్యా కిషన్ ఖాతా నుంచి సైబర్ నేరగాడు రూ. పదివేలను నొక్కే శాడు. కొమ్ముగూడేనికి చెందిన ఆటో డ్రైవర్ కమిషన్‌కు ఆశపడడంతో రూ. 3లక్షలు నొక్కే శారు. సూరారం యువకుడు కూడా ఇటీవల సైబర్ మోసానికి గురయ్యాడు. ఇది ఇలా ఉండగా జూలూరుపాడుకు చెందిన ఓ యువ కుడికి పడమటనర్సాపురానికి చెందిన ఓయు వతి తన మాయ మాటలతో వల వేసి రూ.10 లక్షలను కాజేసింది. దీంతో సదరు యువకుడు జూలూరుపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సైబర్ మోసాలకు బలైన బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్, సైబర్‌క్రైం స్టేషన్లలో ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదయ్యాయి. నేటికీ వారు ఏమి తేల్చకపోవడంతో బాధి తులు ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఎంతో మంది సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపో యిన సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ బాధితులు బయటకు చెప్పుకోవడం లేదు.

సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసే విధంగా చేపడుతున్న అవగా హన కార్యక్రమాలు మండలంలో నామనామ మంత్రంగా సాగుతున్నాయి. ఈ ప్రచారం ప్రజ ల్లోకి అంతగా వెళ్లడం లేదు. అంతేకాకుండా సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన లేక పోవడంతోనే నష్టపోతున్నారు. సైబర్ మోసా లపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేదని బాధితులు అంటున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు, ప్రజలు, రైతులు మోసాపోతున్నా రని, ఇప్పటికైనా సైబర్ నేరాలపై నిఘా విభాగం విస్తృత ప్రచారం చేసి ప్రజల్లో అవగా హన కల్పించాలని కోరుతున్నారు.

బయట పడని బాధితులెందరో : భూక్యా కిషన్ రైతు, సాయిరాం తండా



సైబర్ నేరగాళ్ల చేతిలో ఎంతో మంది మోసపోయినప్పటికీ వారిలో కొంత మంది మాత్రమే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. నా ఖాతాలో నుంచి రూ 10వేలను సైబర్ నేరగాడు డ్రా చేశాడు. మండలంలో ఇంకా ఎంతో మంది వీరి బారిన పడి నష్టపో యినప్పటికీ బయటకు చెప్పుకోలేక వారిలో వారే కుమిలి పోతున్నారు. సైబర్ నేరగాళ్లపై పోలీసులు ఉక్కుపాదం మోపి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంచాలని ఇందుకోసం ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి.

దాచుకున్న డబ్బు పోయింది: మల్కం మహేష్, యువకుడు జూలూరుపాడు



పైసా పైసా కూడా బెట్టి అవసరాలకు ఉప యోడపడుతుందని బ్యాంకు ఖాతాలో దాచుకున్న డబ్బును మోసగాళ్లు దోచుకుంటే ఏమి చేయలేని నిస్స హాయ స్థితిలో పడిపోయాను. బాంక్యులో దాచుకున్న సొమ్ముకు భద్రత లేకుండా పోయింది. రూ. 70 వేలను కొట్టేశారు. మోస గాళ్ళు పన్నే పన్నాగంలో నాలాం టి వాళ్ళెం దరో బాధితులుగా మారారు. వీరి మోసా లపై నిఘా నేత్రాన్ని అప్రమత్తం చేసి బాధి తులకు న్యాయం చేయాలి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డి.శ్రీలక్ష్మి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్



సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్ ఎత్తవద్దు. ఓటీపీలు వస్తే వాటి వివరాలు ఎవరికీ చెప్పవద్దు. ప్రజలు అత్యాశకు వెళ్లి నష్టపోవద్దు. పోలీస్ శాఖ అధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా చర్యలు తీసుకుంటాం.

కట్టుకున్నోడే.. కాలయముడయ్యాడు

- పత్తి చేలో కత్తితో నరికి హత్యచేసిన భర్త
- పాపకొల్లు ముత్యాలమ్మ కాలనీలో ఘటన

జూలూరుపాడు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కట్టుకున్న భార్యను భర్తే కడతేర్చిన సంఘటన సోమవారం సాయంత్రం జూలూరుపాడు మండలం లోని పాపకొల్లు పంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ కాలనీలో జరిగింది. వివరాలివీ.. టేకులపల్లి మండలం ముత్యాలంపాడుకు చెందిన సునీతతో పాపకొల్లు ముత్యాలమ్మ కాలనీకి చెందిన ధారావత్ గోపికి 18 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇంటర్, తొమ్మిదో తరగతి చదువుతున్న ఇద్దరు కుమార్తెలున్నారు. సునీత(35), గోపి కౌలుకు తీసుకుని పత్తి వేసిన పొలంలో పనులు చేసేందుకు ఉదయాన్నే వెళ్లారు. సాయంత్రం 5గంటలు దాటినప్పటికీ తల్లిదండ్రులు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కూతుళ్లు బంధువులకు చెప్పారు. దీంతో బంధువులు చేను వద్దకు వెళ్లి చూడగా సునీత మృతిచెంది ఉంది. ఆమె తల, కంటి భాగంలో కత్తితో నరికిన గాట్లున్నాయి. అక్కడ గోపి కనిపించకపోవడంతో బంధువులు గ్రామంలోకి వచ్చి విషయం తెలపగా.. వారు పోలీసులకు సమాచారం అందించారు. కాగా గోపి కొంత కాలంగా మద్యానికి బానిసై భార్యపై అను మానాన్ని పెంచుకుని గొడవ పడుతున్నాడని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ శ్రీలక్ష్మి, ఎస్ఐ బాదావత్ రవి సందర్శించారు. సునీత భర్త గోపి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

తల్లిదండ్రులకు నామ ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మంమామిళ్లగూడెం,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ మాజీలోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మి ఐదోవర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలోని నామ ముత్తయ్యా-వర లక్ష్మి స్మృతివనాన్ని సోమవారం నామ తన సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య, సోదరి కమ్మ ధనమ్మ, కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా తలిదండ్రుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. అమ్మత్యాగం, దాతృత్వం కుటుం బానికి ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమంలో నామతో పాటు నామ తరుణ్, కనకమేడల సత్యనారాయణ, గోడ్డేటి మాధవరావు, మోరం పూడి ప్రసాదరావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, వనం నగేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

పలువురికి పరామర్శలు

మాజీఎంపీ నామ నాగేశ్వర రావు సోమవారం ఖమ్మంలో పర్యటించారు.ప్రముఖవ్యాపార వేత్త, మార్కెట్ దిగుమతిశాఖ సీనియర్ సభ్యుడు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. వీడి యోస్ కాలనీలోని రామారావు చిత్రపటానికి నివాళులర్పించారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్‌లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. టీఎన్జీవో ఫంక్ష న్‌హాల్‌లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్నారు.

1న లక్షమందితో 'చలో ఉట్నూరు'

- ధర్మయుద్ధానికి సిద్ధమైన ఆదివాసీలు



ఐక్యత చాటుతున్న దృశ్యం

భద్రాచలం, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): చట్టబ ద్ధత లేని లంబాడీ, ఇతర కులాలను ఎస్టీ జాబి తాలో చేర్చడంపై ఆదివాసీ సంఘాలు నవం బరు 1న లక్షలాదిమందితో చలో ఉట్నూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ తెలి పారు. భద్రాచలంలో జరిగిన జాయింట్ యాక్ష న్ కమిటీ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. చట్టబద్ధత లేని లంబాడాలు, మైదానప్రాంత తెగలు అక్రమ పద్దతుల్లో ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల ఇది చారిత్రక తప్పిద మన్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయల కోసం ఈ చర్య నాడు జరిగిందని అన్నారు.ఆది వాస సంఘాల జేఏసీఈ ఆధ్వర్యంలో ఉద్య మాన్ని నీతిగా నిజాయితీగా నిబద్ధతతో శాంతి యుతంగా ఉద్యమ ప్రణాళిక చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో జాబ్ చైర్మన్ పుణ్యం శ్రీనివాస్, సోయం కన్నరాజు, పూనెం కృష్ణ, పూనెం వీరభద్రం, కొమరం కుమార్, సోడే వెంకట్, కడప వామన్‌రావు, రామారావు, చందా నరసింహారావు, కనక యాదవరావు పాల్గొన్నారు.

'యంగ్ ఇండియా' పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలి

- ఖమ్మం జిల్లా.. రాష్ట్రానికి ఐకాన్‌గా నిలవాలి
- ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మంకలెక్టరేట్,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్‌ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగ తిన పూర్తి చేసి ఖమ్మంజిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తన చాంబర్‌లో జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులపై సోమవారం టీజీఈడబ్ల్యూఐడీసీ సీఈ షఫీమియాతో కలిసి సమీక్షించారు. భవనాల నిర్మాణ పురోగతి పనుల నమూనా మ్యాప్‌లను పరిశీలించారు. అధికారులకు కలెక్టర్ పలుసూచనలు చేశారు. యంగ్ ఇండియా స్కూల్ సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్‌స్టేషన్ ఏర్పాటు, టాయిలెట్లు, క్రీడాప్రాంగణం, పైప లైన్, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లు, వసతిగృహాలు, 3వేలమంది విద్యార్థులు, స్టాఫ్‌కు సరిపడ వసతుల కల్పనకు నాణ్యతతో పనులు కొనసాగించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసమీక్షలో పీఆర్‌ఎస్‌ఈ జి.వెంకటరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, విద్యా శాఖ ఈఈ బుగ్గయ్య పాల్గొన్నారు.

కూపన్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా

ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అను దీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో సోమ వారం మధిర నియోజకవర్గ పరిధిలోని 5మండలాల్లో ఇసుక లభ్యతపై అధికారులతో సమీక్షించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల నుంచి ఇసుక లభ్యతకు పరిష్కారం చూపాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో స్థానిక అవసరాల మేరకు అవసరమైన ఇసు కను డంప్ చేయాలన్నారు. ఇసుకడంప్ ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని, ఇసుకడంప్ నుంచి అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావే శంలో పీడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, తహ సీల్దార్లు ఎంపీడీఓలు, ఏఈలు పాల్గొన్నారు.



ఆర్టీసీ సిబ్బందికి ఉచిత భోజనం



కండక్టరుకు భోజనం ప్యాకెట్ అందిస్తున్న ఆర్ఎం

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా అధిక సమయం డ్యూటీలు నిర్వహించిన డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి సోమవారం ఒక్కరోజు ఉచిత భోజనాన్ని ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. టీజీఎస్ ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి ఆదేశా లతో రద్దీ సమయంలో డ్యూటీలో ఉన్న ఉద్యో గులకు, సిబ్బందికి ఖమ్మం రీజియన్ పరిధి లోని 7డిపోల పరిధిలోని ఉద్యోగులకు, సిబ్బం దికి భోజనం ఏర్పాటు చేశామని ఆర్ఎం సరిరాం తెలిపారు. ఉద్యోగులు, సిబ్బంది కృషి వల్లనే ప్రయాణికులకు ఇబ్బందులు కలగ కుండా సర్వీసులు నడపగలిగామని కొనియాడారు. ఆర్టీసీ అభివృద్ధిలో వారిపాత్ర కీలమకమని ఆర్ఎం గుర్తు చేశారు. ఈకార్య క్రమంలో డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య, డిపోమే నేజర్ శివప్రసాద్, సెక్యూరిటీ ఎస్ఐ కోటాజీ, ఉద్యోగులుపాల్గొన్నారు.

కలప తరలలేదు.. నకిలీ పర్మిట్లు ఇచ్చారు

(3వ పేజీ తరువాయి)

ఉమ్మడి వరంగల్, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సండ్ర కలప తరలిస్తున్నట్టు చింత కాని బీట్ ఆఫీసర్ ద్వారా నేషనల్ పర్మిట్లు పొందారు.సూర్యాపేట,మహబూబాబాద్ జిల్లా లోని ప్రైవేట్ భూముల్లో పెంచిన సండ్ర కర్రను అక్రమంగా తరలించారు. ఈ క్రమంలో కలప అక్రమ రవాణా జరుగుతున్న వాహనా లను మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో అక్కడి అట వీశాఖ అధికారులు సీజ్ చేసి.. ఖమ్మం జిల్లా అధికారులకు సమాచారమిచ్చారు. దాంతో విచారణ చేసిన డీఎఫ్వో సిద్ధార్థ విక్రమ్‌సింగ్ చింతకాని బీట్‌ఆఫీసర్‌పై చర్యలకు ప్రతిపాదిం చామని, సూర్యాపేట, మహబూబాబాద్‌లోని మరికొందరిపై చర్యలు తీసుకోనున్నామన్నారు. అలాగే జరిగిన విషయంపై రాష్ట్ర అటవీశాఖ పిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్‌కు నివేదిక ఇచ్చామని తెలిపారు. దీనిపై ఉమ్మడి ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల అటవీశాఖ అధికా రులను కూడా అప్రమత్తం చేశామన్నారు.

బీజేపీకి వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలతో అవగాహన

సీపీఎం భద్రాద్రి జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న మచ్చా వెంకటేశ్వర్లు

కొత్తగూడెంటౌన్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): బీజేపీకి వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల్లో అవగాహన కుదుర్చుకుంటామని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తగూడెం మంచికంటి భవన్‌లో సోమవారం జరిగినవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీతో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తుఉండదని ఆయన స్పష్టం చేశారు. భద్రాద్రి జిల్లాలో 120సర్పంచ్, 80 ఎంపీటీసీ, 8ఎంపీపీ,6జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలనుకుంటున్నామన్నారు.ఈ ప్రతిపాద నకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని లేని పక్షంలో తమకు బలమున్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. ప్రస్తుతం నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా సిద్ధమవుతున్నట్లు తెలి పారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గస భ్యులు అన్నవరపు సత్యనారాయణ, కె.బ్రహ్మా చారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖమ్మం మెడికల్ కళాశాలలో 100 సీట్ల భర్తీ

- రేపటి నుంచి తరగతులు



కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మంకలెక్టరేట్,అక్టోబరు5(ఆంధ్రజ్యోతి):ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 2025-26 సంవత్సరానికి ఎంబీబీఎస్ ప్రవేశాలు పూర్తయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ తెలిపారు. రెండో విడత కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత 100 సీట్లు సోమ వారం నాటికి భర్తీ అయ్యాయి. మూడోవిడత కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. అయితే వీటిలో జాతీయ కోటాలో సీట్లు మాత్రమే బదిలీలు అయ్యే ఆస్కారం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. కాగా స్టేట్ కోటాల్లో మొత్తంగా ఇప్పటి వరకు 85 సీట్లు భర్తీ అయినట్లు తెలిపారు. సోమవారం మెడికల్ కళాశాలలో చేరడానికి వచ్చిన విద్యా ర్థుల ధ్రువీకరణ పత్రాలను అధికారులు సిబ్బంది పరిశీలించి ప్రవేశాలు నిర్వహించారు. బుధవారం నుంచి ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

రామన్నగూడెం భూముల జాయింట్ సర్వే ప్రారంభం



సర్వే చేస్తున్న రెవెన్యూ, అటవీశాఖాధికారులు

అశ్వారావుపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో చాలా సంవత్సరాలుగా గిరిజనులు, అటవీశాఖ అధికారుల మధ్య వివాదం నెల కొంది. సర్వేనెంబర్లు 30,36,39 లో వందలాది ఎకరాల భూమి అటవీశాఖ ఆక్రమణలో ఉంది. ఈ భూమి గిరిజనులదని, రెవెన్యూ అధికారుల జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా తమకు ఉన్నాయంటూ రామన్నగూడెం గిరిజ నులు చాలా కాలంగా పోరాడుతూ వస్తున్నారు. పలు పద్ధతుల్లో నిరసనలు, నిరవధిక దీక్షలు, పాద యాత్రలు, ఎన్నో రకాల నిరసన కార్యక్ర మాలు చేపడుతూ వచ్చిన ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులకు వినతులు చేస్తూనే ఉన్నారు. ఆ భూమి తమదంటే తమదేనంటూ ఇటు గిరిజ నులు, అటు అటవీశాఖాధికారులు వాగ్వాదం పడుతూ వచ్చారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి సదరు భూములను జాయింట్ సర్వే చేపట్టి భూముల స్వరూపాన్ని గుర్తించాలని ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం అటవీ, రెవెన్యూ అధికారులు గిరిజనుల సమక్షంలో జాయింట్ సర్వేను ప్రారంభించారు. వాస్తవంగా ఆ భూమి రెవెన్యూ పరిధిలోనిదా, అటవీ పరి ధిలోనిదా గుర్తించేందుకు ఈ సర్వేను చేపడు తున్నట్టు అధికారులు వెల్లడించారు. సర్వేలో తహసీల్దార్ రామకృష్ణ, అటవీ రేంజ్ అధికారి మురళి, ఎఫ్‌డీసీ మేనేజర్, మండల సర్వేయర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీపై స్పష్టత ఇవ్వాలి



ఎస్వోటూ జీఎంకు వినతి పత్రాన్ని అందిస్తున్న కార్మికులు

మణుగూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించి అపరాధ రుసుము (షార్ట్ ఫాల్ పెనాల్టీ)పై సింగరేణి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని కో రుతూ సోమవారం సింగరేణి కాలరీస్ కాంట్రా క్టు కార్మికుల యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో కార్మికులు ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాస చారికి, ఇతర అధికారులకు వినతిపత్రాన్ని అం దించారు. యూనియన్ రాష్ట్ర నాయకుడు నా సర్ పాషా మాట్లాడుతూ.. కాంట్రాక్టు కార్మి కులు అనారోగ్య, ఇతర సమస్యల వల్ల విధుల కు రాలేకపోతే వారికి పెనాల్టి విధించే వా రని తెలిపారు. అలాగే సంస్థ కాంట్రాక్టు కార్మికులకు చెల్లిస్తామన్న లాభాల వాటా ఐదువేల ఐదు వందల రూపాయాలు నేటికి కార్మికులకు అ కౌంట్లలో జమకాలేదన్నారు. సమస్యలు విన్న ఏరియా ఎస్వోటూ జీఎం శ్రీనివాసచారి పరి ష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సాధన పల్లి రవి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, బద్రం, నగేష్, సాంబయ్య, లింగయ్య, వినోద్, తిరుపతి, వెంకటాచారి, సమ్మయ్య, రామాచారి, శివాజీ, నాగరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



జలగం వెంగళరావు | జలగం కొండల్‌రావు | భువనసుందర్‌రెడ్డి | వాణీ రమణారావు | సీతారామారావు | పూనెం రామచంద్రయ్య

ఖమ్మం జడ్పీ పాలకవర్గానికి

65 వసంతాలు



- 11 సార్లు ఎన్నికలు
- 12 మంది జడ్పీ అధ్యక్షులు
- 60 ఏళ్ల తర్వాత జడ్పీ విభజన
- విభజన తర్వాత రెండో దఫా ఎన్నిక

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కీలక భూమిక పోషించిన జిల్లా పరిషత్‌కు 65 వసంతాలు నిండాయి. జిల్లా పరిషత్‌కు పాలకవర్గం ఏర్పాటై 65ఏళ్లు కావస్తోంది. ఆరున్నరదశాబ్దాల కాలంలో అనేక మంది రాజకీయ నేతలకు అవకాశం కల్పించిన ఘనత మన ఖమ్మం జడ్పీకి దక్కింది.

1959లో జడ్పీ ఏర్పాటు..

జిల్లా పరిషత్ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు 11 సార్లు ఎన్నికలు జరిగాయి. 12 మంది అధ్యక్షులు పనిచేశారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. 2011 నుంచి ఆగస్టు 2014 వరకు జడ్పీకి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. ప్రస్తుతం కూడా 14నెలలుగా ప్రత్యేక పాలనే కొనసాగుతోంది. వరుసగా చూసుకుంటే 1959 నుంచి 1964 వరకు జలగం వెంగళరావు జడ్పీకి తొలి అధ్యక్షునిగా కొనసాగారు. ఆ తర్వాత ఆయన సోదరుడు జలగం కొండలరావు ఆగస్టు 5 1964 నుంచి 1970 వరకు పనిచేశారు. ఆగస్టు 17 1970నుంచి 1975 వరకు ఆర్. భువనసుందర్‌రెడ్డి కొనసాగారు. 1981లో వాణిజయరావు ఎన్నికవ్వగా ఏడాదిలోనే ఆమె పదవీచ్యుతులయ్యారు. జడ్పీ అధ్యక్షురాలిగా ఆమె సమావేశాలను సకాలంలో నిర్వహించలేదన్న కారణంతో పదవీచ్యుతులు కాగా ఆ తర్వాత ఉపాధ్యక్షునిగా ఉన్న ఏ సీతారామారావు అధ్యక్షునిగా కొనసాగారు. ఆయన 1982 ఆగస్టు 23 నుంచి 1983 జనవరి 27 వరకు పనిచేశారు. ఆతర్వాత 1983 జనవరి 28 నుంచి 1987 వరకు పూనెం రామచంద్రయ్య పనిచేశారు. 1987 నుంచి ఏప్రిల్ 24 1992 వరకు ఐదేళ్లపాటు చేకూరి కాశయ్య జడ్పీ అధ్యక్షునిగా పనిచేశారు. పినపాక మండలానికి చెందిన చందాలింగయ్య 2001 జూలై 23నుంచి 22 జూలై 2006వరకు ఐదేళ్ల పనిచేశారు. 23 జూలై 2006 నుంచి 22 జూలై 2011 వరకు గోనెల విజయలక్ష్మీ పనిచేశారు. ఆతర్వాత మూడేళ్ల పాటు వరుసగా కలెక్టర్లు సిద్దార్థజైన్, శ్రీనివాసశ్రీనరేష్, ప్రత్యేక అధికారులుగా పనిచేశారు. ఇలంబరిది కలెక్టర్ మాత్రం 7 రోజుల పాటు పనిచేశారు. కాగా 2014 ఏప్రిల్‌లో జడ్పీ కి ఎన్నికలు జరిగినప్పటికీ ఆగస్టు 7న జడ్పీ అధ్యక్షురాలిగా గడిపల్లి కవిత ఎన్నికయ్యారు. నాలుగు నెలల తర్వాత జడ్పీ అధ్యక్షురాలి ఎన్నిక జరిగింది. అయితే ఆమె ఈ ఏడాది ఫిబ్రవరి 2న రాజీనామా చేశారు. ఆతర్వాత ఫిబ్రవరి మూడో వారం నుంచి జడ్పీ అధ్యక్షునిగా బరపటి వాసుదేవరావు 11వ అధ్యక్షునిగా పనిచేశారు. ఈయనే ఖమ్మం జిల్లా జడ్పీకి చివరి అధ్యక్షుడిగా మిగిలారు. జిల్లా విభజన తర్వాత తొలిసారిగా ఖమ్మం జడ్పీ అధ్యక్షునిగా లింగాల కమల్‌రాజ్ ఎన్నికయ్యారు. ఆయన 2019 ఆగస్టు 7 నుంచి ఐదేళ్లపాటు 2024 ఆగస్టు 6వరకు కొనసాగారు. ఆ తర్వాత నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఏడాది పాటు అప్పటి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జడ్పీ ప్రత్యేక అధికారిగా పనిచేయగా ప్రస్తుత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రెండు నెలలుగా ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు.

ఆరున్నర దశాబ్దాల తర్వాత విభజన

ఆరున్నర దశాబ్దాల తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ విభజన అయ్యింది. 2014 వరకు జరిగిన ఎన్నికలు ఉమ్మడిగా జరగ్గా 2019లో తొలిసారిగా, ప్రస్తుతం రెండో మారు జడ్పీకి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలకు విడివిడిగానే జరుగుతున్నాయి.

ఖమ్మం జిల్లా పరిషత్ 1959లో ఏర్పాటయ్యింది. అప్పట్లో జలగం వెంగళరావు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. నాటి నుంచి నేటి వరకు 12 మంది జడ్పీ అధ్యక్షులుగా పనిచేశారు. ఉమ్మడి జడ్పీ చివరి అధ్యక్షునిగా బరపటి వాసుదేవ రావు పని చేశారు. విభజన తర్వాత ఖమ్మం జడ్పీ తొలి అధ్యక్షుడిగా లింగాల కమల్‌రాజ్ పనిచేశారు.



చేకూరి కాశయ్య | చందా లింగయ్యదొర | గోనెల విజయలక్ష్మి | గడిపల్లి కవిత | బరపటి వాసుదేవరావు | లింగాల కమల్‌రాజ్

వివిధ ఘటనల్లో పలువురిపై కేసులు

భార్యను వేధిస్తున్న భర్తపై...

చింతకాని, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలేటి మారెమ్మను భర్త శ్రీను కొంత కాలంగా వేధిస్తున్నాడు. కుల పెద్దలు సర్ది చెప్పినా వినిపించుకోవడంలేదు. భర్త చేష్టలపై విసుగుచెందిన మారెమ్మ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తిపై ..

చింతకాని: మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి చెందిన నారపోగు సావిత్రిపై సమీప గృహానికి చెందిన నారపోగు కొండలరావు దాడి చేసి గాయపర్చాడు. సావిత్రికి చెందిన గొర్రెలు రోడ్డుపైకి వచ్చాయన్న కారణంగా వివాదం జరిగింది. సావిత్రి ఫిర్యాదు మేరకు కొండలరావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

దాడి ఘటనలో ముగ్గురిపై...

చింతకాని: కానిస్టేబుల్ కుటుంబంపై దాడి చేసిన ఘటనలో ముగ్గురిపై సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నాగులవంచ ప్రధాన సెంటర్‌లో పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దైవదర్శనానికి వెళ్లి వస్తున్న కానిస్టేబుల్ కట్టికోల శ్రీనివాస్‌తో పాటు బంధువులు వెళ్తున్న కారుకు నాగులవంచ వద్ద ద్విచక్ర వాహనంతో పాతర్లపాడు గ్రామానికి చెందిన పోకిరీలు అడ్డుగా పెట్టి ఆపారు. కారు హారన్ కొట్టారన్న కారణంగా కారులో ఉన్న కవిత, సంగీత, సందీప్, సునీతలపై ముగ్గురు వ్యక్తులు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. సంఘటనను వీడియో తీస్తుండగా వారి సెల్‌ఫోన్లును పగలగొట్టి చంపుతామని బెదరించారు. ఈ సంఘటనపై బాధితురాలు కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాతర్లపాడుకు చెందిన దిలీప్ పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

చెరువులో పడి బాలిక మృతి



వివరాలు సేకరిస్తున్న పోలీసులు(ఇన్‌సెట్‌లో వర్షిత(ఫైల్)

టేకులపల్లి, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ బాలిక మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని జేత్యాతండాలో జరిగింది. టేకులపల్లి పోలీసుల కథనం ప్రకారం... జేత్యాతండా గ్రామానికి చెందిన లాకావతు మంగీలాల్, జ్యోతి దంపతుల కుమార్తె వర్షిత(14) గ్రామానికి చెందిన మరో ఇద్దరు బాలికలతో కలిసి సోమవారం ఉదయం గ్రామ సమీపంలోని తెల్లవాగుచెరువు వద్దకు వెళ్లింది. అక్కడ ఆటలాడుకుంటూ వర్షిత ప్రమాదవశాత్తు చెరువులో జారి పడింది. ఆమె వెంట ఉన్న మరో ఇద్దరు బాలికలు బయపడి విషయాన్ని ఇంటివద్ద ఎవ్వరికి తెలియజేయలేదు. దీంతో సాయంత్రానికి కూతురు ఇంటికి రాకపోవడంతో బాలిక తల్లిదండ్రులు ఆ ఇద్దరిని మీతో పాటు వచ్చిన తమ కూతురి ఎటుపోయిందని గట్టిగా అడగటంతో మంచినీళ్ల కోసం వెళ్లగా చెరువులో జారిపడిందని తెలిపారు. వెంటనే బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు చెరువు వద్దకు వెళ్లి చెరువులో గాలించగా బాలిక మృతదేహం లభ్యమయింది. విషయం తెలుసుకున్న టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. బాలిక చెరువులో పడి మృతిచెందడంతో జేత్యాతండాలో విషాదచాయలు అలుముకొన్నాయి. కాగా మృతిచెందిన బాలిక బూర్గంపాడు గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుంది..

కోడిపందేల స్థావరంపై దాడులు

అశ్వారావుపేట రూరల్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట మునిసిపాలిటీ పరిధిలోని పోకలబజార్‌లో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై సోమవారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ యయాతిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది వ్యక్తులు కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించామని తెలిపారు.. దాడుల్లో రూ.10,600 నగదు, ద్విచక్ర వాహనం, రెండు కోడిపుంజులు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. దాడుల్లో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ యాయతిరాజు తెలిపారు.

ముగిసిన కోటమైసమ్మతల్లి జాతర

» గతేడాది కంటే పెరిగిన ఆదాయం



కారేపల్లి, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో ఐదు రోజులుగా జరుగుతున్న కోటమైసమ్మ అమ్మవారి జాతర సోమవారం ఘనంగా ముగిసింది. జాతర ముగింపు అనంతరం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆరు హుండీలను ఆలయ సిబ్బంది, సేవకులు లెక్కించారు. ఆదాయం గతంలో కంటే ఈ ఏడాది రూ.1,92,437ఆదాయం అదనంగా వచ్చింది. వ్యాపారులకు ఘననీయంగా ఆదాయం సమకురింది.గత సంవత్సరం రూ.27,17,949రాగా, ఈఏడాది రూ. 29,10,386 సమకూరింది. ఈసందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పట్టాభిరామారావు, ఈవో వేణుగోపాలచార్యులు, జిల్లా ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమ్మవారి జాతర సందర్భంగా వర్షంలేకుండా ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెలించుకున్నట్లు తెలిపారు. లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ పూజారి కైలాష్‌శర్మ, పగడాల మోహన్‌కృష్ణ, పర్సాసాయి తదితరులు పాల్గొన్నారు

చివరి రోజు భారీగా తరలివచ్చిన భక్తులు

కోటమైసమ్మతల్లి జాతర ముగింపు రోజు మండల పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. జాతరలో స్టాల్స్‌వద్ద సందిడి చేశారు. ఆలయం వద్ద ధ్వజస్తంభం వద్ద పలువురు మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఈనెల 2నుంచి ప్రారంభమై ఐదు రోజుల పాటు జాతర కొనసాగింది.



పూజలు చేస్తున్న భక్తులు



హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది

భద్రాద్రి జిల్లా నోడల్ అధికారుల నియామకం

కొత్తగూడెం, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు వివిధ విభాగాల నోడల్ అధికారులను నియమించినట్టు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతీ దశలో సమన్వయంతో పనిచేసి, విధి నిర్వహణలో ఏ లోపం చోటు చేసుకోకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. నోడల్ అధికారులు అందరూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

- మానవ వనరులు - బి. నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి
- బ్యాలెట్ బాక్స్‌లు - జె. నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి
- రవాణా సౌకర్యాలు- వెంకట రమణ, జిల్లా రవాణా అధికారి
- శిక్షణ కార్యక్రమాలు - కె. శ్రీరామ్, జిల్లా ఉపాధి అధికారి, సాయి కృష్ణ, సబ్జెక్ట్ అసిస్టెంట్, విద్యా శాఖ
- సామగ్రి నిర్వహణ- జి. దినేశ్ కుమార్, సహాయ సంచాలకుడు (మైన్స్ అండ్ జియాలజీ), వై.టీ.టీ.వీ రమణ రావు, అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం
- ఎంసీసీ, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ- ఎం. విద్యా చందన, (లోకల్ బాడీ), జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి
- వ్యయ గణాంకాల సేకరణ- కె. సంజీవరావు(జిల్లా ప్రణాళిక అధికారి)
- అభ్యర్థుల ఖర్చు లెక్కల పర్యవేక్షణ- శ్రీనివాస్(జిల్లా ఆడిట్ అధికారి)
- ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డేటా పర్యవేక్షణ- మధుసూదన్ రెడ్డి(పరిశ్రమల జనరల్ మేనేజర్)
- మోడల్ కోడ్ ఉల్లంఘన కేసుల పరిశీలన- ఎం. శ్రీనివాస్ చౌదరి, (డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్)
- చట్టపరమైన కేసుల నమోదు, చర్యలు- సీహెచ్ శ్రీనివాస్ (ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్)
- ఎన్నికల వ్యయ పర్యవేక్షణ - ఎ. శ్రీనివాస్ (జిల్లా సహకార అధికారి)
- అబ్జర్వర్ల సమన్వయానికి - ఎస్. త్రినాథ్ బాబు (సివిల్ సప్లై జిల్లా మేనేజర్)
- బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ- వి. బాబు రావు(జిల్లా వ్యవసాయ అధికారి)
- మీడియా కమ్యూనికేషన్, సమాచార ప్రసారానికి - మహ్మద్ అజ్గర్ హుస్సేన్, జిల్లా పౌర సంబంధాల అధికారి
- హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం- శ్రీరామ్ సుశీల్ కుమార్(జిల్లా ఇన్‌ఫార్మాటిక్స్ అధికారి)
- రిపోర్టులు, నివేదికల సమర్పణ- బి. నాగలక్ష్మి(సీఈవో), కె. చంద్రశేఖర్, (జడ్పీ డిప్యూటీ సీఈవో),
- వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణ- జె. సైదేశ్వర రావు, (ఈ-డీఎం), భద్రాద్రి కొత్తగూడెం, హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి

తల్లిదండ్రులను ఇంట్లో నుంచి గెంటేసిన తనయుడు

» ఆశ్రయం ఇచ్చిన వారిపైనా ఆగ్రహం, దాడికి యత్నం



నిరాశ్రయులైన రాంబాబు మంగాదేవీలు

భద్రాచలం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని సుభాష్‌నగర్ కాలనీలో నివాసముంటున్న వనచర్ల వెంకటేష్ అనే వ్యక్తి తల్లిదండ్రులను ఆదివారం ఇంట్లో నుంచి గెంటేసి ఇంటికి తాళం వేసినట్లు తల్లిదండ్రులు రాంబాబు మంగాదేవిలు వాపోతున్నారు. దీంతో వారు తమ కొడుకుపై పోలీసులకు ఫిర్యాదు చేయగా మద్యం మత్తులో ఉండటంతో సోమవారం పిలుస్తామని పేర్కొనడంతో పాటు రాత్రి మరో చోట వారు ఆశ్రయం తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో సమీపంలో తెలిసిన వారు ఇంట్లో రాత్రి ఆశ్రయం తీసుకోగా సోమవారం తన ఇంటికి వెళ్లిన సమయంలో సైతం తండ్రి రాంబాబును ఇంట్లోకి రావద్దంటూ నెట్టేసినట్లు వారు వాపోతున్నారు. ఇదే సమయంలో వారికి రాత్రి సమయంలో ఆశ్ర యం ఇచ్చిన వారిపై సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాయితో దాడికి ప్రయత్నించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో సోమవారం పోలీసుల వద్దకు వెళ్లగా సాయంత్రం రమ్మనడంతో మళ్లీ తమకు తెలిసిన బం ధువుల ఇంటి వద్ద వెళ్లి ఆశ్రయం పొందగా ఆ సమయంలో సైతం కొడుకు వెంకటేష్ తల్లిదండ్రులను దుర్భాషలాడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

ఇదిలా ఉండగా భర్తను కోల్పోయి తమ వద్దే ఉంటున్న అక్క కేత భవానిని ఇంట్లో నుంచి పంపించి వేయాలంటూ కొడుకు ఒత్తిడి తెస్తున్నట్లు తల్లిదండ్రులు, అక్క ఆరోపించారు. తల్లిదండ్రుల ఆలనపాలన తనే చూస్తుంటానని, మా తండ్రి రాంబాబు అనారోగ్యం కారణంగా ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తూ ఉంటుందని అక్క భవాని పేర్కొంది. ఈ క్రమంలో తల్లిదండ్రులను తనను బయటకు గెంటేసినట్లు ఆమె పేర్కొంది. ఈ విషయమై పోలీసులను ఆశ్రయించనున్నట్లు వారు తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ఖమ్మం క్రైం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి) : దాడి ఘటనపై ఖమ్మం త్రీ టౌన్‌పోలీస్ స్టేషన్‌లో సోమవారం రాత్రి కేసు నమోదైంది. నగరంలోని 17 డివిజన్ కాల్వకట్ట వద్ద నివసించే బోడ నగేష్, బట్టు వినయ్ నివాసాలపై పాత కక్షల నేపథ్యంలో కొందరు శనివారం రాత్రి దాడి చేశారు. దీంతో బోడ కార్తీక్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన బోడ గౌతం, సచిన్, ప్రవీణ్, హనుమంతు, మహేష్, పవన్, రాములు, సామెల్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

దాచుకున్న డబ్బులు ఇవ్వాలి

» రిటైర్డ్ ఉద్యోగుల ఆందోళనబాట



ధర్నా నిర్వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మూడు మూడున్నర దశబ్దాల పాటు ప్రభుత్వానికి సమాజానికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత కూడా ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. భవిష్యత్‌లో పిల్లల చదువుల కోసం, పెళ్లిల్ల కోసం అనారోగ్యం వస్తే ఆసుపత్రిల కోసం, ఇలా రకరకాల భవిష్యత్తు సమస్యలను దృష్టిలో పెట్టుకుని పైసా..పైసా కూడబెట్టిన సొమ్ము ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన ఉమ్మడి జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో కమిటీను ఎన్నుకున్నారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. మొదటివారం జిల్లా స్థాయి అధికారులకు రెండవ స్థాయి ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని రిటైర్డ్ ఉద్యోగులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈ నెలలో రెండో వారంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పేర్కొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్. జయరాం అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు ఎం. రామారావు (ఆర్‌పీ), అధ్యక్షులు సింగారావు జయరాం, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. భారతి ఈడీఎన్, సంయుక్త కార్యదర్శి ఎ. సాగర్, కోశాధికారి పివి నాగేంద్రరావు ఈడీఎన్, కార్యదర్శులు జి. ముత్యం, రామకోటేశ్వర్‌రావు ఈడీఎన్, ఎం. మహేందర్ ఎన్నికయ్యారు.

గుండెపోటుతో డీఎస్పీ విష్ణుమూర్తి మృతి



విష్ణుమూర్తి(ఫైల్)

జూలూరుపాడు, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సబ్బతి విష్ణుమూర్తి (58) గుండెపోటుతో ఆదివారం అర్థరాత్రి హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో మృతి చెందారు. దీంతో ఆయన స్వగ్రామం జూలూరుపాడు మండలంవెంగన్నపాలెం గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. పోలీస్ శాఖలో ఆయన అంచెలచెలుగా ఎదిగి ఏసీపీగా ఉద్యోగోన్నతి సాధించారు. గతంలో హైదరాబాదులోని కమిషనరేట్ పరిదిలో ఏసీపీగా ఆయన విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన కుమురం భీం జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మృతదేహాన్ని సోమవారం రాత్రికి స్వగ్రామం వెంగన్నపాలేనికి తీసుకువచ్చి మంగళవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన మృతికి పలువురు సంతాపాన్ని తెలియజేశారు.

ములకపాడులో అస్థిపంజరం గుర్తింపు

దుమ్ముగూడెం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి ములకపాడు గ్రామ శివార్లలో సోమవారం గుర్తు తెలియని మానవ మగ అస్థిపంజరాన్ని స్థానికులు గుర్తించారు. గడచిన ఆగస్టు నెల 26న రాత్రి సమయంలో ములకపాడుకు చెందిన సిద్ది రవికుమార్ అదే గ్రామంలోని తన మిత్రుడు దాసరి ప్రశాంత ఇంటికి వెళ్లి భోజనం చేసిన తర్వాత కనబడకుండా పో యాడు. తాజాగా లభించిన అస్థిపంజరం కనబడకుండా పోయిన రవికుమార్‌దిగా కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. పోలీసులకు సమాచా రం అందడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రవికుమార్‌కు తరచూ ఫిట్స్ వస్తుంటాయని, అతడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లోనే పోలీసులు కేసు నమోదు చేశారు.



స్వగ్రామంలో పల్లవికి సన్మానం

ఖమ్మంరూరల్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తాళ్ళూరి పల్లవిని తన స్వగ్రామం ఆరెంపులలో గ్రామస్తులు సన్మానించారు. గ్రామంలో సోమవారం సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు బండి జగదీష్ ఆధ్వర్యంలో పల్లవికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పల్లవి తల్లిదండ్రులు రవి,అజితాలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండయ్య, బండి రవికుమార్, మల్లిఖార్జున్, రాధాకృష్ణ, దావూద్, మహేష్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్, వెంకటి, అప్పారావు, రమణ, భాస్కర్, యాకయ్య, ఖాసీం, ప్రకాష్‌రావు, అప్పిరెడ్డి, నాయరాయణ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

ఖమ్మంఅర్బన్,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్‌లో పార్టీ మండల కన్వీనర్ వాంకుడోతు దీపానాయక్ అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా బాలాజీ, షేక్ సిద్దిక్, రాయల మోహన్‌రావు, రాయల శ్రీనివాసరావు, జక్కం స్వాతి, జ్యోతి, లీల, గారపాటి ముత్తయ్య, గుగులోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నప్రాశనలు



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న సీడీపీవో

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): పోషణ మాసం సందర్భంగా ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని నిజాంపేట సర్కిల్ అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు, గర్భిణిలకు సోమవారం నగరంలోని మెమినార్ పాఠశాలలో సీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అర్బన్ సీడీపీఓ వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ విజయకుమారి హాజరయ్యారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

తిరుమలాయపాలెం, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలు ప్రజలల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామసహాయం నరేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని హైదరసాయిపేట, జల్లేపల్లి, పాతర్లపాడు, మేడిదపల్లి, మహ్మదాపురం, బచ్చోడు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో అనినవర్గాల ప్రజలకు అన్యాయంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీచైర్మన్‌చావా శివరామకృష్ణ, మాజీజడ్పీటీసీ బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణంలేక ప్రజల ఇక్కట్లు



అధ్వానంగా ఉన్న బంధంపల్లి-బీరోలు మధ్య చప్టా

తిరుమలాయపాలెం,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీరోలు-బంధంపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం లేక ప్రజలు నానా ఇక్కట్లుపడుతున్నారు. గతేడాది కురిసిన భారీవర్షాలతో బంధంపల్లి-బీరోలు గ్రామాల మధ్య ఉన్న చప్టా పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఇటీవల కురిసినవర్షాలతో పూర్తిగా పాడైపోయింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ ప్రాంతంనుంచి నిత్యం ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు తీవ్ర నరకయాతన పడుతున్నారు. చప్టావద్ద పెద్దపెద్ద గుంతలు ఏర్పడి కనీసం నడవడానికి కూడా వీలులేకుండా పోయింది. ప్రభుత్వం చప్టా స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా పనులు ప్రారభించలేదు.

పంటలను పరిశీలించిన ఏవో



వరిని పరిశీలిస్తున్న ఏవో

ఖమ్మంఅర్బన్,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): రఘునాధ పాలెం మండలం పాపటపల్లి గ్రామ పరిధిలోని వరి పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయాధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల వరి పంటపై అగ్గితెగులు ఉధృతిని గమనించామన్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు, పగటి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసాల కారణంగా అగ్గితెగులుకు కారణమయ్యిందన్నారు. అగ్గి తెగులు సోకిన వరి పైరు ఆకుల మీద నూలు కండె ఆకారంలో ఎర్రటి మచ్చలు ఏర్పడి ఆకులన్నీ కాలిపోయినట్లుగా అవుతాయన్నారు. వరిలో అగ్గితెగులునివారణకు ఐసో ప్రోతయోనిల్ ఎకరానికి 400 మిల్లీలీటర్లు లేదా, ట్రైసైకలాజోల్ 200 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.

జాతీయ బీసీసంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీసంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడుగా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణ వరపు శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం హైదరాబాదులో శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని కృష్ణయ్య అందించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన అన్నికమిటీలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ప్రజాసమస్యలపై పోరాటాలను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య, మరీదు ప్రసాద్‌గౌడ్, రాజేందర్, రేగా రమేష్ పాల్గొన్నారు.



కంకరతేలి అధ్వానంగా ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌రోడ్



అల్లిపురం జంక్షన్‌లో..

మూణ్నాళ్ల ముచ్చటే

ఇటీవల కురిసిన భారీవర్షాలకు నగర శివార్లలోని పలు రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి.. ముఖ్యంగా సంభానినగర్ నుంచి అల్లీపురం వెళ్లే రోడ్డు జంక్షన్‌లో కంకర తేలింది. పెద్దపెద్దగుంటలతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌రోడ్ రోడ్లు మరమ్మతులు చేపట్టిన కొద్దిరోజులకే కంకరతేలి నడవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద కంకర రాళ్లు లేచి నడవలేని స్థితిలో ఉంది. మంత్రి తుమ్మల ఈ రోడ్ల దుస్థితిపై పలుసార్లు అధికారులను రోడ్డు త్వరగా వేయాలని ఆదేశించినా.. సంబంధిత అధికారులు స్పందించకపోవడం శోచనీయం. అధికారులు పట్టించుకుని నూతనంగా రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫొటోలు: ఆంధ్రజ్యోతి, స్టాఫ్‌ఫొటోగ్రాఫర్ ఖమ్మం

పిల్లల్లో పఠనా సామర్థ్యం పెంపునకు చర్యలు

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మంకలెక్టరేట్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరెట్‌లో తన చాంబర్‌లో సోమవారం ప్రతీ విద్యార్థి పఠన కార్యక్రమంపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే ప్రతీ విద్యార్థికి తప్పని సరిగా చదివే సామర్థ్యం అందే దిశగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. చింతకాని మండలంలో ఎంపిక చేసిన 5ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద పిల్లలకు రీడింగ్ సామర్థ్యం పెంచేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన యాప్ ట్రయల్ రన్ చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీరోజూ ఈ కార్యక్రమం క్రింద ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి పిల్లలు చదివే సామర్థ్యం పెంపుదలకు కృషి చేయాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఒక పీరియడ్ రీడింగ్ సామర్థ్యం కోసం కేటాయించాలని, నేటినుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీవిద్యార్థికి తప్పనిసరిగా రీడింగ్ స్కిల్ అందాలని, పిల్లలు చదవడంతో పాటు చదివింది అర్థం చేసుకునే గ్రహణశక్తి పెంపొందించేలా మన బోధన ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సీహెచ్ రామకృష్ణ, సీఎంవో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విలీన కష్టాలు.. వీడడంలే!

(3వ పేజీ తరువాయి)

అధికంగా వస్తున్నాయి. కార్పొరేటర్లు కూడా తరచూ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు.

నిస్తేజంగా రెవెన్యూ విభాగం

కొన్ని నెలలుగా ఖమ్మం నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగం నిస్తేజంగా మారిపోయింది. అవినీతి ఆరోపణలతో ప్రక్షాళన దిశలో కేఎంసీలో పనిచేసిన ఆర్వోను నెరేడుచర్లకు డిప్యూటేషన్ వేశారు. అక్కడ పనిచేస్తున్న అధికారిని ఖమ్మం ఆర్వోగా నియామకం చేశారు. అయితే ఖమ్మంలో బాధ్యతలు స్వీకరించిన ఆర్వో క్షేత్రస్థాయిలో పర్యటించలేక పోయారు. బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో సమన్వయం లేక పోయిందని ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఖమ్మం నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగం నిస్తేజంగా మారిందని కార్పొరేటర్లు గగ్గోలు పెడుతున్నారు.

ముగింపు దశలో కార్పొరేటర్ల పదవీ కాలం

మరో ఆరు నెలల్లో కార్పొరేటర్లు పదవీ కాలం ముగియనుంది. ఈలోపు విలీన ప్రాంతాల్లోని ప్రజలకు కనీసం ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు, తాగునీటి పంపులు లాంటి పనులైనా చేయకుంటే తిరిగి ప్రజల్లోకి వెళ్లేదెలా అన్న ఆవేదనలో వారున్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య స్పందించి రెవెన్యూ సమస్యలు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

స్ట్రాంగ్‌రూంను పరిశీలించిన కలెక్టర్



కొణిజర్ల,అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): కొణిజర్ల మండలంలోని తనికెళ్ల గ్రామంలో మెయిన్‌రోడ్డు పక్కన గల గ్రేస్‌కళాశాల నందు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల స్ట్రాంగ్‌రూం కౌంటింగ్ హాల్‌ను సోమవారం సాయంత్రం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. కొణిజర్ల మండలంతోపాటు వైరా, చింతకాని, మండలాలకు సంబంధించిన కౌంటింగ్ కూడా ఇక్కడే జరగనున్న దృష్ట్యా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. స్ట్రాంగ్‌రూం వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, సీసీకెమేరాలతో కూడిన వసతులుండాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్‌హాల్‌లో ఎలాంటి వసతులు కల్పించాలో అధికారులకు సూచించారు. ఎన్నికల సిబ్బందికి మంచినీటి, భోజనవసతిపై వివరించారు. స్ట్రాంగ్ రూం వద్ద బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్‌పి.శ్రీజ, జడ్పీ సీఈవో దీక్షారైనా, ఆర్డీవో నరసింహారావు, అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, తహీసల్దార్ అరుణ, కొణిజర్ల, వైరా, చింతకాని మండలాల ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు

సత్తుపల్లిరూరల్,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలు దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలైన సంఘటన సత్తుపల్లి పట్టణంలో సోమవారం జరిగింది. పట్టణ శివారులోని జేవీఆర్ పార్క్ సమీపంలోని ఇద్దరు చిన్నారులు షేక్ అబ్దుల్‌రషీద్, జీ.శ్రావణ్‌కుమార్ పాతసెంటర్ యూపీఎస్ స్కూల్‌లో చదువుతున్నారు. స్కూల్‌కు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఇద్దరు చిన్నారులను వీధికుక్కల గుంపు వెంబడించి కరిచాయి. చిన్నారుల తల్లీదండ్రులు క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ ఎం .యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. గొల్లగూడెంరోడ్, మధురానగర్ రోడ్ నంబర్ 1నుంచి 12వరకు గొల్లగూడెం, బృందావన్ వెంచర్,సాయినగర్ ప్రాంతాలకు ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు, మరియూ 11కేవీ శ్రీనగర్ కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 6నుంచి 16 వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

నేలకొండపల్లి,అక్టోబరు6(ఆంధ్రజ్యోతి)నేలకొండపల్లి, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని బోదులబండలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్యశిబిరాన్ని బోదులబండ, జడ్పీఎస్‌ఎస్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో కళ్లజోళ్ళు అందించనున్నట్లు చెప్పారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలన్నారు. ఉచిత వైద్యశిబిరం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మాత్రమే నిర్వహిస్తారన్నారు. క్యాంపు చైర్మన్ గెల్లా జగన్మోహన్‌రావు, వైస్ చైర్మన్ వెల్లంపల్లి శ్రీనివాస్, కో-చైర్మన్ కనపర్తి కోటేశ్వరరావు, కోశాధికారి దండా రవీంద్రబాబులు ప్రకటన చేసిన వారిలో ఉన్నారు.

వారంలో సమస్యలు పరిష్కారం కావాలి

కేఎంసీ కమిషనర్



ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వారం లోపుగా పరిష్కారం చూపాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశించారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థలో నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ ఫిర్యాదులు స్వీకరించారు. ఖమ్మంనగరంలోని బాలసాని సుభాషిణి తనకు ఇందిరమ్మ ఇంటి పట్టా రాలేదని పదే పదే ప్రజావాణికి వచ్చిన విషయాన్ని కమిషనర్‌కు వివరించారు. దీంతో సమస్య పరిష్కరించాలని ఏఎంసీ అనిల్‌కు ఆదేశించారు. జనన, మరణాల ధ్రువపత్రాలు, ఇంటి పన్నులు, నీటి పంపుల బిల్లులు, అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములు పరిరక్షించాలని ప్రజలు దరఖాస్తులు చేశారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, ఈఈ కృష్ణలాల్, పట్టణ ప్రణాళిక అధికారి వసుంధర పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

బోనకల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన గందమాల సారది(34) కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఐదు నెలల క్రితం భార్య విడిచి వెళ్లింది. ఒంటరిగా మిగిలిన సారది తరుచూ మద్యం సేవిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబీకులు వెతికారు. బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో మృతదేహం పడి ఉండటాన్ని చూసి సారదిగా గుర్తించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టు మార్టర్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించిరు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం



ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు6 (ఆంధ్రజ్యోతి): నగరంలోని క్రాంతి రెసిడేన్షియల్ జూనియర్ కళాశాలలో 1990-92లో ఇంటర్మిడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారంరాత్రి నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ కళాశాల లేనప్పటికీ అక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు వివిధరంగాలలో అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో లీగల్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

ఖమ్మంకలెక్టరేట్,అక్టోబరు5(ఆంధ్రజ్యోతి):జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం లీగల్ ఎయిడ్ సెంటర్‌ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కెవీ చంద్రశేఖర్ ప్రారంభించారు. జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని పారదోలాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది యువత, తమ పిల్లలు పక్కదోవ పడతున్నారని వారిని గుర్తించి మార్చాలన్నారు. ఇది మనందరి బాధ్యత అని అన్నారు. ఆస్పత్రిలో ప్రారంభిస్తున్న ఈ లీగల్ ఎయిడ్ కేంద్రాన్ని అన్ని జిల్లాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తులను ఈ కేంద్రాల్లో కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు మందులు అందించి వారిని స్వస్థ పరచాలన్నారు. ఇలాంటి సేవల్లో న్యాయసేవాధికార సంస్థ ముందుంటుందన్నారు. డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీశనివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు లీగల్ ఎయిడ్ సెంటర్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ నరేందర్,సైక్రియాటిస్ట్ సౌమ్య,పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.



లీగల్‌ఎయిడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు

రైతుబజారులేని మునిసిపాలిటీ

- కూరగాయల కోసం ఖమ్మం వెళ్లాల్సిందే
- రూరల్ మండలం నుంచి కూరగాయల సరఫరా

ఖమ్మంరూరల్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): వందల ఎకరాల్లో కూరగాయలు సాగు అవుతున్నా.. ఆ మునిసిపాలిటీ పరిధిలో రైతుబజారు లేదు. ఫలితంగా ఇక్కడి ప్రజలు ఖమ్మం వెళ్లి కూరగాయలు కొనుక్కుంటున్నారు. ఇక్కడ సాగైన కూరగాయలు ఇక్కడి నుంచి నిత్యం వందల క్వింటాల వరకు ఖమ్మం పట్టణానికి చేరుతున్నాయి. ఫలితంగా రైతులు కూడా పంటలను అమ్ముకునేందుకు ఇబ్బందిపడుతున్నారు. 12 గ్రామ పంచాయతీలతో ఏదులాపురం మునిసిపాలిటీ ఇటీవల నూతనంగా ఏర్పాటైంది.ఇందులో2011 లెక్కల ప్రకారం 36వేల జనాభా ఉన్నారు. ప్రస్తుతం ఆసంఖ్య 65 వేలకు చేరుకుందని అంచనా. ఈ మున్సిపాలిటిని 32 వార్డులుగా విభజించారు. దీనిపరిధిలో 20,030అవాసాలు ఉన్నాయి. పట్టణానికి కూతవేటు దూరంలోనే ఉండటంతో ఈప్రాంతంలో నివాసం ఉండేందుకు ఎక్కువగా ఇష్టపడుతు ఇక్కడే నిర్మాణాలు చేపడుతున్నారు.

రైతు బజారు కరువు

వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలకు కావాల్సిన రైతుబజారు అందుబాటులో లేకుండా పోయింది. దీంతో ప్రజలు ఆకుకూరలు,కూరగాయలు కొనేందుకుఖమ్మం వెళ్లాల్సి వస్తోంది. ఈ క్రమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మునిసిపాలిటీ పరిధిలో ప్రధానంగా సత్యనారాయణపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి, బారుగూడెం, గొల్లగూడెం, ముత్తగూడెం గ్రామాల్లో రైతులు ఆకుకూరలు, కూరగాయలు పెద్దఎత్తున సాగు చేస్తుంటారు. ఇక్కడ పండిన కూరగాయాలను నిత్యం ఖమ్మంలోని రైతుబజారులకు తీసుకు వెళ్లి విక్రయిస్తుంటారు. ముని సిపాలిటీ పరిధిలో కూరగాయలు సాగుచేసే గ్రామాలున్నప్పటికీ ప్రజల అవసరాలు తీర్చే రైతుబజార్ అందుబాటులో లేకుండా పోయింది.

ప్రతిపాదనలు పంపించాం

ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం కమిషనర్

మునిసిపాలిటీ పరిధిలో రెండు చోట్ల రైతు బజార్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాము. నాయుడుపేట, వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. నాయుడుపేట వద్ద స్థలం పరిశీలించాము. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించి రైతుబజారు ఏర్పాటు చేస్తాం.



డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం



తల్లాడ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలకొడిమ గ్రామం నుంచి గ్రూప్2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన వడ్డే సాయిభార్గవ్‌ను సోమవారం మాజీ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చదువులో ప్రతిభావంతుడైన సాయిభార్గవ్ గతంలో గ్రూప్4లో జూనియర్ అసిస్టెంట్‌గా, గ్రూప్2లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ దిరిశాల దాసురావు, తాళ్లూరి నాగభూషణం, చిన్నా పాల్గొన్నారు.

ఓటు ఆయుధంతో

మహిళా వ్యతిరేకులను ఓడించాలి

వైరా, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): మహిళా వ్యతిరేకులను ఓటు ద్వారా ఓడించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, కోశాధికారి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. మండలంలోని రెబ్బవరంలో మచ్చా మణి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఐద్వా వైరా డివిజన్ మహాసభలో వారు ప్రసంగించారు. మహిళలను వంటింటికి పరిమితం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని సూచించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మహిళా యోధురాళ్లు మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఐద్వా జెండాను సామినేని సుగుణమ్మ ఆవిష్కరించారు. మహిళా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేరుగు రమణ, బండి పద్మ, వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, నాయకురాళ్లు శీలం పకీరమ్మ, జొన్నలగడ్డ సునీత, బెల్లం లక్ష్మీ, పెండ్యాల సుమతి, తాళ్లపల్లి విజయ, గుడిమెట్ల రజిత, కొండబోయిన ఉమ, తోట కృష్ణవేణి, జెర్రిపోతుల పుష్పరాజ్యం, ముత్తమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బుగ్గవీటి సరళ



అధ్యక్ష, కార్యదర్శులుగా ఉమ, రజిత

ఐద్వా వైరా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా కొండబోయిన ఉమ, గుడిమెట్ల రజిత ఎన్నికయ్యారు. 24మందితో కార్యవర్గాన్నిఎన్నుకున్నారు.

స్ట్రాంగ్‌రూంను పరిశీలించిన కలెక్టర్

కొణిజర్ల, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): కొణిజర్ల మండలంలోని తనికెళ్ల గ్రామంలో మెయిన్‌రోడ్డు పక్కన గల గ్రేస్‌కళాశాలనందు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు గాను సంబంధించిన స్ట్రాంగ్‌రూం కౌంటింగ్ హాల్‌ను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. కొణిజర్ల మండలంతోపాటు వైరా, చింతకాని, మండలాలకు సంబంధించిన కౌంటింగ్ కూడా ఇక్కడే జరగునున్న దృష్ట్యా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. స్ట్రాంగ్‌రూం వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, సీసీకెమేరాలతో కూడిన వసతులుండాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్‌హాల్‌లో ఎలాంటి వసతులు కల్పించాలో అధికారులకు సూచించారు. ఎన్నికల సిబ్బందికి మంచినీటి, భోజన వసతిపై వివరించారు. స్ట్రాంగ్‌రూం వద్ద బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్‌పి.శ్రీజ, జడ్పీ సీఈవో దీక్షారైనా, ఆర్డీవో నరసింహారావు, అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, తహసల్దార్ అరుణ, కొణిజర్ల, వైరా, చింతకాని మండలాల ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కల్లూరుకు చేరిన ఎన్నికల సామగ్రి

కల్లూరు, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామాగ్రి ఎట్టకేలకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి చంద్రశేఖర్‌తో పాటుగా సంబంధిత అధికారులు ఆ సామాగ్రిని పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో గ్రామ పంచాయితీల వారిగా అవసరమైన ఓటర్ల జాబితాలు, నామినేషన్, విత్డ్రా ఫామ్‌లు, పోలింగ్‌లో అవసరమైన సీల్‌కవర్లు, ఇతరత్ర ఫామ్‌లు ఇక్కడకు చేరుకున్నాయి. మండల పరిధిలో గల 23 గ్రామ పంచాయితీల వారిగా అవసరమైన సామాగ్రి జిల్లా కలెక్టరెట్ కార్యాలయం నుంచి ఇక్కడకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఈ నెల 8 తేదిన రైతువేదికలో పిఓ, ఏపిఓలకు స్థానిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ప్రత్యేక శిక్షకులచే శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. పత్రాల పరిశీలనలో ప్రత్యేక శిక్షకులు సుదర్శన్ పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న అధికారులు

స్థానికంలో సీపీఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

వైరా, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, ఎన్నికలకు సిద్ధం కావాలని ఆపార్టీ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రా బాబు పిలుపునిచ్చారు. సోమవారం వైరాలో స్వర్ణ రమేష్ అధ్యక్షతన జరిగిన సీపీఐ నియోజకవర్గ ముఖ్యనాయకుల అత్యవసర సమావేశంలో ఎర్రా బాబు మాట్లాడారు. స్థానిక సంస్థల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించుకొని పూర్వ వైభవాన్ని తీసుకురావాలని సూచించారు. నాయకులు రావి చిన్నరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, గడల భాస్కర్, యామాల గోపాలరావు, ఉంగరాల సుధాకర్, మణిగ కోటేశ్వరరావు, పాపగంటి సుదర్శన్, తాతా వెంకటేశ్వరరావు, బానోతు దల్‌సింగ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రా బాబు

వీధికుక్కల దాడిలో చిన్నారులకు గాయాలు



సత్తుపల్లిరూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలు దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలైన సంఘటన సత్తుపల్లి పట్టణంలో సోమవారం జరిగింది. పట్టణ శివారులోని జేవీఆర్ పార్క్ సమీపంలోని ఇద్దరు చిన్నారులు షేక్ అబ్దుల్‌రషీద్, జీ.శ్రావణ్‌కుమార్‌లు పాతసెంటర్ యూపీఎస్ స్కూల్‌లో చదువుతున్నారు. స్కూల్‌కు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఇద్దరు చిన్నారులను వీధికుక్కల గుంపు వెంబడించి కరిచాయి. సమాచారం తెలుసుకున్న చిన్నారుల తల్లీదండ్రులు క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వీధికుక్కల స్వైర విహారాన్ని అరికట్టాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించేది లేదు

ముదిగొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక రవాణా చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదే లేదని సీఐ మురళీ హెచ్చరించారు. ముదిగొండ మండలం పెద్దమండవ, గంధసిరి మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను సువర్ణాపురం వద్ద సోమవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపట్టే ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేయడంతోపాటు ట్రాక్టర్లకు సరైన పత్రాలు, డ్రైవర్లకు లైసెన్స్‌లు లేకపోతే అట్టి వాహనాలను సీజ్ చేయటం జరుగుతుందన్నారు. గత పదిరోజుల్లోనే 30ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.



పోలీసులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

శ్మశాన వాటిక రోడ్డు కోసం దీక్షలు

వైరా, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అనేక సంవత్సరాల తరబడి ఉన్న శ్మశాన వాటిక స్థలానికి వెళ్లేందుకు అవసరమైన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ వైరా మునిసిపాలిటీ రెండో వార్డులోని హనుమాన్ బజార్‌కు చెందిన వారు సోమవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. శ్మశాన వాటికకు వెళ్లేందుకు అవసరమైన రోడ్డు స్థలాన్ని ఆక్రమించిన సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, ఈ రహదారి స్థలానికి శాశ్వత హద్దులు నిర్ణయించాలని ఈ దీక్షలు నిర్వహించారు. గత పదేళ్ల నుంచి ఈ ప్రాంత ప్రజలు శ్మశాన వాటిక దారి కోసం ఆందోళన చేస్తుండగా కొన్నేళ్ల కిందట దారి స్థలానికి బౌండరీలు నిర్ణయించి రాళ్ల పాతినప్పటికీ ఆక్రమించిన వ్యక్తి వాటిని తొలగించి తమను ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ రహదారి స్థలం శ్మశాన వాటిక కొణిజర్ల మండలంలోని గుండ్రాతిమడుగు రెవెన్యూ పరిధిలో ఉండటంతో అక్కడి తహసీల్దార్ నారపోగు అరుణ, వైరా ఎస్ఐ పుష్పాల రామారావు వెంటనే దీక్షా శిబిరానికి చేరుకొని స్థానికులతో సంప్రదించారు. దారి స్థలాన్ని పరిశీలించారు. వారంరోజుల్లోనే ఈ సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని తహసీల్దార్ అరుణ, ఎస్ఐ రామారావు హామీ ఇవ్వడంతో శాంతించి దీక్షలను విరమించారు.



రిలే నిరాహారదీక్ష చేస్తున్న స్థానికులు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షుడిగా శ్రీనివాస్

ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు6(ఆంధ్రజ్యోతి): జాతీయ బీసీసంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడుగా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం హైదరాబాదులో శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని కృష్ణయ్య అందించారు.ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించిన అన్నికమిటీలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ప్రజాసమస్యలపై పోరాటాలను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య, మరీదు ప్రసాద్‌గౌడ్, రాజేందర్, రేగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విపక్షంలో ఉన్నా 'స్థానికం'లో గెలుస్తాం: మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): విపక్షంలో ఉన్నామని నిరాశ చెందాల్సిన అవసరం లేదని, స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే గెలుస్తామని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సత్తుపల్లి మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను గెలుపొందిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఏమీ చెప్పింది.. అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఏమి జరుగుతోందో ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని అన్నారు. కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇవ్వకపోగా ఆ చెక్కులను కూడా ఆలస్యంగా ఇస్తుందన్నారు. సత్తుపల్లిలో 100పడకల ఆసుపత్రి నిర్మాణం బీఆర్ఎస్ హయాంలోనే పూర్తిచేసినా ఇంకా శిథిలమైన ఆసుపత్రిలోనే సేవలు అందిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైందని ఆరోపించారు. దళిత, గిరిజన బంధులకు రూ.12లక్షల చొప్పున ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టిన విపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులు వేధిస్తున్నారని, సోమవారం కూడా ఒక కార్యకర్తను కల్లూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారన్నారు. తిరుమలాయపాలెం మండలంలో కార్యకర్తను వేధించడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. గతంలో ఎన్నడూలేని సాంప్రదాయాన్ని తీసుకువచ్చారని విమర్శించారు. ఆంధ్రా నుంచి అక్రమంగా ఇసుకను సత్తుపల్లి మీదుగా రవాణా చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆరోపించారు. పరిషత్ ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దని అన్ని ఎన్నికలను సవాలుగా తీసుకుని కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలంలో స్థానిక ఎన్నికల మండల కన్వీనర్‌గా దొడ్డా శంకరరావు, సభ్యులుగా కూసంపూడి రామారావు, వాసురెడ్డి, మోదుగు పుల్లారావు, హరికృష్ణారెడ్డిలతోపాటు కమిటీని ప్రకటించారు. మాజీ జడ్పీటీసీ కూసంపూడి రామారావు, కాల్నేని వెంకటేశ్వరరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, మాదిరాజు బంగారావుశర్మ, మోదుగు పుల్లారావు పాల్గొన్నారు.



సత్తుపల్లి సమావేశంలో మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య

అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

వేంసూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం వేంసూరు మండలం వెంకటాపురంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండలంలో విజయం సాధించే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, మందపాటి మహేశ్వర్‌రెడ్డి, మారోజు సురేష్, కంటే వెంకటేశ్వరరావు, మోరంపూడి శ్రీధర్, గరిగంటి రాంబాబు, గాయం రాంబాబు, మిరియాల ప్రసాద్, రాయల సత్యనారాయణ, భీమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, బాబురెడ్డి, కుక్కపల్లి సుధాకర్, రాంబాబు, కాటే జమలారావు, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సండ్ర

పెనుబల్లి: త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం వీఎంబంజర్‌లో జరిగిన బీఆర్ఎస్ మండల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకత్వం సిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు కనగాల వెంకట్రావ్, చెక్కిలాల లక్ష్మణ్‌రావు, చెక్కిలాల మోహన్‌రావు, సుధాకర్‌రావు, గిరిజాపతిరావు, నీలాద్రీబాబు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

కల్లూరు: కల్లూరు మునిసిపాలిటీ పరిధిలో గల కప్పలబంధం గ్రామంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పలు కుటుంబాలను పరామర్శించారు. కప్పలబంధం గ్రామనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడైన వేముల శ్రీనివాసరావు ఇటీవల జరిగిన ఓ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా సమాచారం అందుకున్న సండ్ర ఆయన కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం మాజీ సర్పంచు మందపాటి మాధవరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి సీతారావమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విలీన కష్టాలు.. వీడడంలే!

(3వ పేజీ తరువాయి)

అధికంగా వస్తున్నాయి. కార్పొరేటర్లు కూడా తరచూ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు.

నిస్తేజంగా రెవెన్యూ విభాగం

కొన్ని నెలలుగా ఖమ్మం నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగం నిస్తేజంగా మారిపోయింది. అవినీతి ఆరోపణలతో ప్రక్షాళన దిశలో కేఎంసీలో పనిచేసిన ఆర్వోను నేరేడుచర్లకు డిప్యూటేషన్ వేశారు. అక్కడ పనిచేస్తున్న అధికారిని ఖమ్మం ఆర్వోగా నియామకం చేశారు. అయితే ఖమ్మంలో బాధ్యతలు స్వీకరించిన ఆర్వో క్షేత్రస్థాయిలో పర్యటించలేక పోయారు. బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లతో సమన్వయం లేక పోయిందని ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఖమ్మం నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగం నిస్తేజంగా మారిందని కార్పొరేటర్లు గగ్గోలు పెడుతున్నారు.

ముగింపు దశలో కార్పొరేటర్ల పదవీ కాలం

మరో ఆరు నెలల్లో కార్పొరేటర్లు పదవీ కాలం ముగియనుంది. ఈలోపు విలీన ప్రాంతాల్లోని ప్రజలకు కనీసం ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు, తాగునీటి పంపులు లాంటి పనులైనా చేయకుంటే తిరిగి ప్రజల్లోకి వెళ్లేదెలా అన్న ఆవేదనలో వారున్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య స్పందించి రెవెన్యూ సమస్యలు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

పిడుగుపాటు.. తప్పిన పెనుప్రమాదం

ముదిగొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పిడుగుపాటుతో పెనుప్రమాదం తప్పిపోయింది. మండలంలోని వనంవారిక్రిష్ణాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఒక్కసారిగా వర్షం కురవడంతోపాటు నేరేడు చెట్టుపై పిడుగు పడింది. ఆ సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులెవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిపోయింది. పిడుగు శబ్ధానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉలిక్కిపడ్డారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

బోనకల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన గండమాల సారది(34) కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఐదు నెలల క్రితం భార్య విడిచి వెళ్లింది. ఒంటరిగా మిగిలిన సారది తరుచూ మద్యం సేవిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాక పోవడంతో కుటుంబీకులు వెతికారు. బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో మృతదేహం పడి ఉండటాన్ని చూసి సారదిగా గుర్తించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించిరు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

ముదిగొండ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పిలుపునిచ్చారు. సోమవారం ముదిగొండ మండలం వెంకటాపురంలో ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్, సీపీఎం పార్టీలు కలిసి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఏమి జరుగుతోందో ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని అన్నారు. కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇవ్వకపోగా ఆ చెక్కులను కూడా ఆలస్యంగా ఇస్తుందన్నారు. అలాగే విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం కేవలం చర్చలకే పరిమితమైందని, బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. స్థానిక ఎన్నికల్లో మంచి ప్రజాప్రతినిధులను ఎన్నుకొనేందుకు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందంటే అది కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో అనుభవం లేదు కానీ వారి జేబులు నింపుకోవడంలో అనుభవం ఉందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, నాయకులు సామినేని హరిప్రసాద్, పోట్ల వెంకటప్రసాద్, బంకా మల్లయ్య, పచ్చా సీతరామయ్య, స్వాతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

అయ్యప్ప మాలధారుల దీక్ష ప్రారంభం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం 76మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలధారణ చేపట్టారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి గణపతిహోమం, అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు మాలధారణ గావించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఈనెల 16వ తేదీ నుంచి వచ్చేనెల 30వ తేదీ వరకు దీక్ష చేపట్టిన అయ్యప్పలకు అన్నప్రసాదం (భిక్ష) ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దోసపాటి అమరలింగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీనివాస్, ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, రావి నాగేశ్వరరావు, మామిళ్లపల్లి హరిబాబు, దురిశేటి శ్రీనివాస్, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాస్, పొలిశెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప మాల చేపట్టిన భక్తులు

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



ప్రేరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎన్ఆర్ఐ శ్రీనివాసరెడ్డి

తల్లాడ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ ప్రొఫెసర్ గాదే సమ్మయ్య, ఎన్ఆర్ఐ ఎన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఝాన్సీరాణి అధ్యక్షతన జరిగిన ప్రేరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తాము ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నతస్థాయికి ఎదిగామని వివరించారు. జీవితపు సవాళ్లను అన్నివేళల్లో ఎవరైనా ఎదుర్కోవాల్సిందేనని, వాటి నుంచి ఎవరికీ మినహాయింపు ఉండదన్నారు. చేసే ప్రతీ పనిలో సమయ పాలన తప్పనిసరని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చదివితే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ పోట్ల ఏసయ్యచౌదరి, శీలం సత్యనారాయణరెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరావు, వెంకటయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.